గల్పిక:

అడవిగాచిన వెన్నెల

కొడవటిగంటి కుటుంబరావు

"ఏం చేస్తున్నావు, బ్రదర్?" అంటూ రామ్మూర్తి వచ్చాడు

"ఏం చెయ్యటం లేదులే, రా!" అన్నాను, చుమువుతున్న పేపరు మడిచి ప్రక్కన పెడుతూ

రామ్మూర్తీ నేను ఇరవైఆరేళ్ళ కితం కలుసుకున్నాం – ఒకే క్లాసులో ఆనాటి నుంచీ మే మిద్దరం సన్నిహితులం అయితేమేం స్నేహితులమని చెప్పలేను స్నేహానికి ఒకరినొకరు అర్థం చేసుకోవడమూ, ఒకరి అంతరంగం మరొకరికి విప్పి చెప్పుకోవటమూ ఉండాలి నన్ను రామ్మూర్తి అర్థం చేసుకున్నాడని చెప్పలేను, నా అంతరంగం రామ్మూర్తికి విప్పి చెప్పిన పాపాన నేనెన్నడూ పోలేదు అయితే రామ్మూర్తిని నేను పూర్తిగా అర్థం చేసుకున్నానంటానా, అతని మనస్సులో కలిగే భావాలు వాదగ్గిర దాచడుగనజ మామధ్య స్నేహితం లేదనికూడా గట్టిగా చెప్పటానికీలేదు ఈస్నేహాన్ని పురస్కరించుకుని రామ్మూర్తి వారానికోసారి వాదగ్గిరికి వస్తూఉంటాడు తన బుర్రలో పుట్టిన గొప్పభావాలు నాతో చెబుతూంటాడు నేను ఓపికగా వాటిని వింటూంటాను తనను అర్థం చేసుకోగలవాడు ఒక్కడన్నా ఉన్నందుకు సంతోషించి రామ్మూర్తి వెళ్ళిపోతుంటాడు.

రామ్మూర్తికి కలిగే గొప్ప ఆలోచనలన్నీ ధనార్జనకు సంబంధించి ఉంటాయి అతను మానసికంగా అర్జించే ధనం సాధారణంగా ఆరేడు సంఖ్యల్లో ఉంటుంది వందా, వెయ్యీ సంపాదించే మార్గాలలోచించటానికి రామ్మూర్తి తన బుర్రను పాడుచేసుకోవడం నేనెన్నడూ చూడలేను. అతను కొద్దిపాటి సంపాదన్నా, పెద్ద కుటుంబమూ కలవాడు కావటంచేత అతని అనుచరులు తరచు డబ్బు సంపాదనమీదికి పోవటం సహజం

"ఏమిటి ఇవాళ పత్రిక విశేషాలు?" అన్నాడు రామ్మూర్తి కూర్చుంటూ

"అమెరికావాళ్ళు క్రిమి బాంబులు వేస్తున్నారని చైనా వాళ్ళంటున్నారు" అన్నాను రామ్మూర్తిలో ఏ భావమూ కలక్కా పోవటం చూసి నా మాటలు అతనికి వినిపించ లేదనుకున్నాను కాని ఒక పావు నిమిషం పరధ్యానంగా ఉండిన రామ్మూర్తి ఆఖరుకు తలతాయ ఊపి "అందులో చాలా డబ్బుంది కెలుసా" అన్నాడు

"ఎందులో?" అన్నాను.

"క్రిములో!"

"వాటిని కొనుక్కునేవాళ్ళున్నారంటావా?" అన్నాను

"ఎందుకు కొనరు? నీ అణువుబాంబు ఎంతోమందిని చంపుతుందో నాకు చెప్పు. దానిఖరీదెంత? దానివల్ల విధ్వంసమయ్యే సంపదమాటేమిటి?" అన్నాడు రామ్మూర్తి

"నేను" అన్నాను అన్నిప్రశ్నలకూ కలిసివచ్చేటట్టు

"క్రిములు తయారు కావటానికయే ఖర్చు బహుస్వల్పం ఫలం అధికం యుద్ధంలో నవు గణించేది జనస్థానమే గదా? ఇన్ని విమానాలూ, టాంకులూ, ఫిరంగులూ, నౌకలూ, నల్బరనులూ, బాంబులూ ఇవన్నీ దేనికి? రెండు విమానాలతో పని జరిగిపోయేదానికి?"

"అయితే ఒక్కచిక్కున్నదేమో?" అన్నాను.

"ఏమిటది?" అన్నాడు రామ్మూర్తి

"ఏ క్రిమినిగాని కోటాన కోట్ల సంఖ్యలో పెరిగేటంతకు అవకాశం ఇచ్చేపరికి దాని పస తగ్గిపోయింది బాంబులకు బదులు క్రిములను వాడాలంటే మరి–"

రామ్మూర్తి ఆలోచించాడు

"నువు చేప్పేది నిజమైతే కొత్త క్రిములను సృష్టించాలన్నమాట మారణాయుధాల్లాగే! మామూలు ప్లేగూ, మహమ్మారి వొంటివెయ్యి కొత్తరకం క్రిములను సృష్టించు! డబ్బుంది!"

"నువు చెప్పేది నిజమేగాని ఎప్పుడూ యుద్ధాలంటూ ఉండేమిటి?"

"యుద్ధాలే అక్కర్లేదు క్రిములను శాంతి కాలంలో కూడా లాభకరంగా ఉపయోగించ వచ్చు అణుశక్తి లేదూ, అట్లాగే! ఉదాహరణకి, లోకభయంకరమైన క్రిమిని కని పెట్టాననుకో నువు దానికి చికిత్స కనిపెడతావు శాస్త్రజ్ఞుల్ని ప్రజల మీదికి వదుల్తాను లక్షలాది జనం ఉండే నగరంమీద వాటర్ వర్క్సు ఇంజనీరునో ఎట్లో పట్టుకుని, వాడికి తగినట్టు లంచం ఇచ్చి నా క్రిములను నీటి వాటర్ సప్లయిలో కలిపేస్తాను. జనానికి రోగాలు పుట్టుకొస్తాయి. నీవు నీ మందును అమ్ముతుంటావు, రూపాయి మందు పది రూపాయలకు అమ్మాలో. లక్షలకు లక్షలు లాభం వస్తుంది. సంఘసేవ! లాభం నీకు నాకూ చెరిసగం. మరో రెండేళ్ళాగితే నేను మరో రోగం వ్యాప్తి చెయ్యటానికి సిద్ధంగా ఉంటాను." చాలా లాభసాటిగా ఉండే ఈసంఘ సేవలో ఒక చిన్న లోస్సు కనిపించింది.

"నా పదిరూపాయల మందు కొనుక్కోనే వాళ్లగతి ఏమిటి?" అన్నాను.

"మనం ఏంచెయ్యగలం చెప్పూ. మందులు కొనుక్కోగలవాళ్ళకు మన మెట్లా బాధ్యులం? పాపుల్లో ఉండే మందులు నయం చెయ్యగల రోగాలతో చచ్చేవాళ్ళు ఉన్నారు మరి! ఏమైనా ఈనాటి మన సమాజం జనక్షయంవల్ల బాగుపడుతుందికాని చెడిపోదు. ఈ మాట మన నాయకులంతా ఒప్పుకున్నారు. దరిద్రులంతా పోయాక చక్కగా ధనికులు మిగులుతారు," అన్నాడు రామ్మూర్తి.

"చెట్టుచేట్లు తెగ్గొట్టాక వంటచెరుకు మిగిలినట్టు" అన్నాను.

రామ్మూర్తికి నామాట వినపడలేదు. రామ్మూర్తి సంఘనీతిని గురించి నే నెన్నడూ గ్రహించని ఒక గొప్ప విషయాన్ని చెప్పాడు. అందులో ఉన్న గొప్ప సత్యం కాస్సేపు నన్ను దిగ్భ్రాంతుణ్ణి చేసింది. యుద్ధయుంటే పరాయి వారిని చంపటం, వ్యాపారమంటే అయిన వారిని చంపటం! యుద్ధ సమయంలో క్రిములను ఇతర దేశాల మీద ప్రయోగించు, మామూలుగా శాంతి యుతమైన వ్యాపారం చేయదలిస్తే నీవారి మీదనే ఉపయోగించు! నవొక్కడివే బాగుపడడంలేదు. వ్యాపారంలో సహకారం ఉంది. వైద్యుడు నీకు భాగస్వామి మందు తయారు చేసేవాడూ, ఇంజక్షనిచ్చే వైద్యుడూ, నీ వాటర్ వర్క్సు ఇంజనీరూ చాలామంది బాగు పడతారు! సంఘసేవకూడా ఉంది! డబ్బు లేక చచ్చేవాళ్ళు చాలగా, కొన్ని లక్షల ప్రాణాలను బతికించిన పుణ్యం కూడా ఉంటుంది. ఇహానికి ఇహం, పరానికి పరం–"

ఇంతసేపూ ఆలోచిస్తున్న రామ్మూర్తి నా ఆలోచనలను భంగం చేస్తూ మళ్ళీ అందుకున్నాడు.

"అసలు వ్యాపారరహస్యం ఎవరికీ తెలియదు. ఇతర సరుకుల్లాగే మందులు కూడా అధికోత్పత్తి అవుతాయి. అవి చెల్లుబడిగాక పాపుల్లో మందులు మిగిలిపోతాయి. అవి ఖర్చయి తేనేగాని కొత్త మందులు ఉత్పత్తి కావు మందుల ఉత్పత్తి పెరిగితేనేగాని వ్యాపారం అభివృద్ధి చెందదు. సప్లయి పెరగాలంటే డిమాండు పెరగాలని ఏ విధ వైద్యా చెబుతాడు. కాని పెద్ద నుదుల వ్యాపారులు ఏం చేస్తున్నారు? ఏమీ చెయ్యడంలేదు. పెద్దనగరాలలో వీధికి నాలుగు కాఫీహోటళ్ళుంటాయి, భోజనహోటళ్లుంటాయి. వీటిలో లక్షలాది జనం తింటారు. హోటలు వాళ్ల సహకారంతో ప్రజలకి మామూలు రోగాలు తగుల్పిస్తే, అజీర్తి, పైత్యం, అనిద్ర నీళ్ళవిరోచనాలు, గ్రహణి– ఏది పడితే అది తెప్పించవచ్చు. మందులు జోరుగా అమ్ముడవుతాయి. కావలిస్తే నీలాభాలో సగం హోటలువాళ్ళకి పారెయ్యి! పట్టమేమిటంటానా! కానిటరీ ఇన్స్పెక్టరు మరీ ఉత్సాహం చూపిస్తే వాళ్లకి లంచాలు పెట్టు! మాట్లాడవే?"

నేనేం మాట్లాడేది? ఇవాళ రామ్మూర్తి మంచి "ఫారం"లో వున్నాడు. ఒకరోజు గుర్రప్పందాలలో వేలకు వేలు చేజేసుకునే ఉపాయం చెప్పాడు. మరోరోజు సినిమాల సహాయంతో డబ్బుచేసుకునే ఉపాయం చెప్పాడు. ఆస్పత్రి కూడా బాలికలకు లంచాలు పెట్టడం గురించీ, గుర్రాలకు మందు పెట్టటం గురించీ, తాను తీసుకోబోయే పిక్చరులో వేషాలు వెయ్యదలచిన వారంతా తన కంపెనీలో వెయ్యి రూపాయల వేతన కొలాలని నియమం పెట్టటం గురించి చిత్రవిచిత్రమైన ఆలోచనలు చెప్పాడు. కాని ఇవాళ రామ్మూర్తి వ్యాపార నీతిసారంముట్టి పరుగు తీలింది. విజృంభించే వ్యాపారంలో అంతర్లీనంగా ఉండే సంఘనీతి ఇంత నగ్నంగా రామ్మూర్తి నా కన్నడూ ప్రదర్శించలేదు.

"ఇంత పెద్దపెద్ద ఆలోచనలు చేస్తావుగాని నువు ఒకటి అడుగుతా అరపలేవేం, రామ్మూర్తీ?" అన్నాను.

"పెట్టుబడి, బ్రదర్! పెట్టుబడి కావాలి దేనికైనా! అదిలేంచే మన ఆలోచనలన్నీ అడివిగాచిన వెన్నెలే అనుకో!" అన్నాడు రామ్మూర్తి ఆకాశంకేసి చూస్తూ.

విశాలాంధ్ర

నవచైనాలో లలితకళల ప్రాధాన్యత

భారత ప్రతినిధివర్గ పర్యటనానుభవాలు

భారత దేశంనుండి నవచైనా వెళ్లిన కళావేత్తల ప్రతినిధివర్గం ప్రజాచైనాను సందర్శించి, ఇటీవలనే మన దేశానికి తిరిగి వచ్చారు. నవచైనాలో భారతీయ ప్రతినిధివర్గ పర్యటనానుభవాల నీవ్యాసం వివరిస్తున్నది.

ఇటీవల అఖిల భారత శాంతికమిటీ, ఇతర వైజ్ఞానిక సంఘాల తరఫున భారత దేశంనుంచి చైనా వెళ్ళిన వైజ్ఞానిక ప్రతినిధివర్గం తిరిగి భారతదేశానికి వచ్చిన సందర్భంలో 27 వ తేదీ లక్ష్మీవారం పాడు ఇక్కడ ఒక ఆహ్వానసభ ఏర్పాటు చేశారుండి. డాక్టరు కిచ్లూ అధ్యక్షత వహించారు.

ప్రతినిధివర్గ నాయకుడు మహాకవి బల్లర్లో మాట్లాడుతూ తన 75 సంవత్సరాల జీవితంలో తాను చైనాలో పొందినంత సంతోషాన్ని ఎప్పుడూ అనుభవించలేదని, మన దేశంలో కళాకళికి చైనాలో ఒకవైపాకు చాల దగ్గర సంబంధముందని, 30 సంవత్సరాల్లో సాధించగలిగే విజయాలను చైనా సంవత్సరాల్లోనే సాధించ గలిగిందని అన్నారు.

కళావేత్తల ప్రశంస

భారతదేశం, చైనాల మిత్రత్వం ఈ నాటిదీ కాదని, ఏ నాటినుంచో మిత్రదేశాలని, అన్నారు. రష్యాలో వోల్గానదీ జలాలతో, గంగానదీ జలాలను కలిపి ఈ యుద్ధం అనే జ్వాలపై కురిపించినవాడే, శాంతి సాధ్యమవుతుందని అనేసరికి కరతాళధ్వనులు మిన్నుముట్టాయి.

ఉత్తర ఇండియాలో ప్రముఖ కళాకారుడు విలాయత్ ఖాన్ మాట్లాడుతూ చైనాలో కళాకారులు చాల గౌరవించబడుతున్నారని ప్రభుత్వం వారికి పూర్తి సహాయం యిస్తోందని అన్నారు. తిరిగి చైనానుంచి వచ్చేటప్పుడు వీడ్కోలు యిచ్చిన సందర్భంలో కరతాలధ్వనులు చేయటం తప్పితే తానేమీ మాట్లాడలేక పోయానని శోకంతో తన కంఠం నుంచి మాట రాలేదని, ఆ నిముషాలు తన జీవితంలో మరచిపోలేనని అన్నారు.

విశాలాంధ్ర ఢిల్లీ విలేఖరి

పేరుపొందిన హిందూస్థానీ సంగీత గాయకుడు మాస్టర్ కృష్ణారావు మాట్లాడుతూ భారత చైనాదేశాల సంగీతానికి కాలా దగ్గర సంబంధముందని కొన్ని రాగాలలో పోలికలు కూడా ఉన్నాయని అన్నారు.

లలితకళల ప్రాధాన్యత

మైసూరు ఆస్థాన విద్వాంసుడు శ్రీ దేవేంద్రప్ప మాట్లాడుతూ చైనాలో లలితకళలు అత్యున్నత స్థాయి వందుకొన్నదని అన్నారు. తాను మైసూరు వెళ్లిన తరువాత, తనకు అవకాశం దొరికిన ప్రతిసమావేశంలో, పల్లలో చైనా, భారత దేశాల మైత్రి నందేశాన్ని ప్రజలకు అందచేస్తానని ఈ ద్వేగంతో అన్నారు. తన భావాలతో ఒక పుస్తకం కూడా వ్రాస్తానని తెలియచేశారు.

ప్రఖ్యాతి గాంచిన గాయకురాలు హీరాబాయి బరోడ్కర్, నాట్యకళా విద్వాంసురాలు భాంస్లేలు తాము చైనాలో చేసుకొన్న చైనా పాటలను పాడే సరికి సభాస్థలం కరతాళధ్వనులతో దద్దరిల్లిపోయింది. రెండవసారి పాడే వరకూ సభికులు వారిని వదలిపెట్ట లేదు.

ఆ తరువాత ఏర్పరచిన పత్రికావిలేఖరుల సమావేశంలో వారు తమఅనుభవాలను వర్ణించారు.

చైనాలో ప్రదర్శన శాలలు

చైనాలో కళకు ప్రభుత్వం ప్రత్యేక స్థానమిస్తుందని, స్కూళ్ళలో, కాలేజీలలో, ప్రతిచోటా తరగతులు ఏర్పాటు చేయబడతాయి. చైనాలో అమెచ్యూర్, ప్రొఫెషనల్ థియేటర్లున్నాయి. ఫ్యాక్టరీలలో, ఆఫీసులలో, పొలాలలో పనిచేసే యువతి యువకులు ఈ అమెచ్యూర్ థియేటర్లలో ఉంటారు. ఉపాధ్యాయులు వారికి తరగతులు ఏర్పాటు చేస్తారు

ముసలి తనం వచ్చిన కళాకారులకు పింఛను యిస్తారు.

పాంగ్ హైవ నగరంలో (అంటే కలత్తానగరం అంటే ఊహించుండి) 250 థియేటర్లున్నాయని, అందులో 25 థియేటర్లు మాత్రమే సినీమాథియేటర్లు; మిగతావన్నీ డ్రామా థియేటర్లు; ఈ థియేటర్లు ఎప్పుడూ ఖాళీలుండవు; టిక్కెట్లకోసం గంటలు, రెండు గంటలూ కూడా నిల్చోవటం కద్దు; ఇది ప్రజలలో ఉన్న కళాతృష్ణను సూచిస్తుంది.

స్టేజీమీద చాల ఖరీదైన దుస్తులు, తెరలు ఉపయోగిస్తారు. వాళ్ళు ఉపయోగించే ఒక తెరకు ఖర్చుచేసే డబ్బుతో, ఇక్కడ మనం ఒక థియేటరు నిర్మించవచ్చు.

హాంకో నగరంలో 60000 మంది ప్రజలు కూర్చొని తిలకించటాన్కి వీలయిన ఒక బహిరంగ ప్రదర్శనశాల ఉందని, స్టేజీమీద ఒకసారి 500 మంది డాన్సు చేయటాన్కి వీలయినంత పెద్దదనీ, ఒక స్టేజీయే మన సినిమాహాలుకు రెట్టింపు ఉంటుందని అన్నారు.

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడడంతో సూర్యోన్నతి మూత్రాలను ఈ రంగంపై ప్రయోగించారా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు వల్లభోల్ జవాబిస్తూ, అటువంటిదేయీలేదనీ, వారు పాతకళారూపాలనే ఉపయోగిస్తున్నారనీ, అయితే శిథిలావస్థులలో మాత్రం మార్పు ఉందని జవాబిచ్చారు.

చైనాలో భారత ప్రతినిధుల ప్రదర్శనాలు

ప్రభుత్వం కళాకారుల రవళనను విదగ్ధదృష్టితో చూడటం లేదా? అన్న ప్రశ్నకు శ్రీ చంద్రశేఖరం జవాబిస్తూ, ఆ డ్రామా మంచో, చెడ్డో ప్రజలే నిర్ణయిస్తారని, అక్కడ ప్రభుత్వం ఏమీ తీసుకోదని జవాబిచ్చారు.

సమాజానికనుగుణ, వ్యక్తిత నటనకు సమాన ప్రాముఖ్యత నిస్తారని అన్నారు.

తాము ప్రధాన నగరాలలో మొత్తం 63 ప్రదర్శనలిచ్చామని పెకింగ్‌లో యిచ్చిన ప్రదర్శనకు వైస్ రాయ్ మావో బరయ్యాడనీ, వచ్చి అయిదవ వరుసలో కూర్చొన్నాడని చెపుతూ క్రింది అంతస్థు మైనంతస్థు లేదనటాన్కి అటువంటి మహావాయికుడు సామాన్యులతో కలిసి కూర్చోవటం ఒక ఉదాహరణగా చెప్పారు. మూడు వరుసల్లో ఎవరు కూర్చొన్నారని అడిగితే సాధారణ కళాకారులు, కార్మికులు ఉన్నారని జవాబిచ్చారు.

చైనా ప్రజలు సంతృప్తిగా జీవిస్తున్నారని, మనం యిక్కడ ఎంతో ఖరీదు అనుకొని గుడ్డలు పట్టుకుంటే సిల్కు బట్ట చైనాలో కిటికీ తెరలుగా ఉపయోగిస్తారని ఆంధ్ర నుంచి వెళ్ళిన చంద్ర శేఖరన్ అన్నారు

నవచైనా ప్రజల నైతికశక్తి

మైసూరు నుంచి వెళ్ళిన బసవప్ప మాట్లాడుతూ తాను ఒక హోటలులో ఒక పాత మూత్రైనను పనికిరాదని పారవేసి, ఆ హోటలునుంచి వెళ్ళిపోయినపుడు అది అక్కడ వదలివేశానని; కాని వెంటనే 'ఇదిగో మర్చిపోయారని' తనవద్దకు వచ్చేదని, ఇలా చైనా వదలివచ్చే వరకూ అది తన్ను వెన్నాడుతూనే వుందని చెప్పి, చైనాలో 'దొంగతనం లేనేలేదు' అని చెప్పారు.

పోస్టాఫీసులో కార్డులు, కవర్లు పెట్టి వుంటాయి. అమ్మేవారు ఎవరూ వుండరు. కాలవలపని తీసుకొని డబ్బులు పెట్టేలా పడ వేయటమే అక్కడ పద్ధతి అని చెప్పారు. 'డబ్బులు పడవేయకుండా పట్టుకొని వెళ్ళిపోవచ్చుకదా?' అని అడిగాను. చైనాప్రజలకు అలాపట్టుకొని వెళ్ళే కలసినంత దారిద్ర్యం ఏమీ అనుభవించటం లేదని, నాదేశం, నాసొమ్మును నేనే దొంగతనంచటం అవుతోందని చైనాప్రజలు భావిస్తున్నారని చెప్పారు.

మరోసారి టాంగాలో జేబురుమాలు జారిపోతే, అది మరుసటి రోజున కవరులో తనకు అందచేయబడిందని కూడా తెలియచేశారు.

భారతీయులపై ప్రగాఢప్రేమ

ఒక ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి తాము చూడడానికి వెళ్ళితే అక్కడ పనిచేస్తున్న 15 వేలమంది కార్మికులు కుమ్మలనుచూచి బ్రహ్మానందపడ్డారని, గంతులు, నినాదాలు చేశారని, చైనా ప్రజలు భారత దేశీయులతో ముఖ్యంగా భారతీయులంటే చాలా అభ్యుదయంగా ఉంటారని చెప్పారు.

ప్రతినిధి వర్గంలో వెళ్ళిన ఒక డాక్టర్‌తో అరగంటసేపు కూర్చొని ప్రత్యేకంగా అతనితో సంభాషించాను. కనీసం 50 ప్రశ్నలైనా వేశాను. ఆ అరగంట అయిన తర్వాత నే నేమీ ప్రశ్నలు వేయలేదని జాబై కింపయింటుంటే వేశాడు! ఏమిటో చెప్పాలని, తనవద్ద ఎంతో సమాచారముందని, ఈ సమాచారం అంతా అతని వద్దనుంచి బాగా చేసేటన్ని ప్రశ్నలు వేయాలి కాబోలు!

చైనా కళాకారులను భారతదేశాన్కి రమ్మని ఆహ్వానించాడని తెలియచేశారు.

కుందేటికొమ్ము

దేవులపల్లి సుబ్బారావు

అదిగో మళ్ళా
స్లోబుఫారంమీద,
మాటల పోగులు!
నాటుమాటలతో
కోటలు కట్టిస్తారు!
అరచేతిలో,
స్వర్గం చూపిస్తారు!
ఇట్టి ఎక్కు నాశం,
చేరవేస్తారు...!
ఈ ఇసుక మీది వ్రాతల్ని
ఈ గాలి మూటల్ని
ఈ నీటి బుంగల్ని
ఈ తోలకరి నడిగళ్ళని
చూసి ఆనందించండి జనులారా!

♦ ♦ ♦

"చెవులున్నాయి కదా...
మా మాటలతో నింపుకోండి...
ఈ ఎరకే ముల్లోకాలు
మా మాటలతో
నిండుకున్నాయి మరి...
"ఆకలివేస్తే కేకలు వెయ్యకండి!
గాడిదల్ని, కాకుల్ని కూడా ముద్దని
మార్చలేలా ప్రయోగించాం,"
పిడుగుల్ని, నక్కల్ని
కూతలు కుయ్యెద్దని
పేర్లో వేయించాం"
ఇదిగో ఎందుకు–
ఇన్ని మాటలు...
"అయిదేళ్ళలో చూడండి!
అభ్యుదయం సాధిస్తాం"
ఈ కొంపలు పీకి, ...
ముత్యాల పందెర్లు వేస్తాం!
పాలరాతి సమాధులు కట్టిస్తాం.
"తాజ్‌మహాల్" దేశంలో–
మీకు ఒక మూడడుగులజాగా!
ఆనందించండి జనులార!
అయిదేళ్ళ వరకు ...
పస్తులైనా సరే గిస్తులైనా సరే...
బ్రతికి ఉండండి జనులార!
గుమ్మాలు కడిగి,
ముగ్గులు వేసివుంచండి...
మేం వొండే అన్నం తినడానికి
ముందే విస్తరి పరుచుకోండి!
గతం గురించి తడమకండి
వెనకవి తలచి తలచి
నెక్కి నెక్కి ఏడిస్తే లాభమేమిటి?
"అయిదేళ్ళలో అభ్యుదయం"
మీ నోటి కందిస్తాము!
విస్తళ్ళు వేసుకోండి జనులార
ఇక పడ్డపనే ఆలస్యం!"

కథానిక

మృతపీరుని సందేశం

కందికట్టు వెంకటేశ్వరరావు

పెట్టాడు. వాళ్ళకు ఓట్లయిస్తామని యింటికివచ్చి మరీ అడిగి వెళ్ళాడు. ఊళ్ళో కుర్రాళ్ళు వాళ్ళుకూడా నుంచున్నారు. యేమిటో ఈ ఎలక్షను ఎవ్వరికి వెయ్యాలో తెలియదు వెయ్యకపోతే సీతాపతిగారితో పోటు. ఆయన తలచుకుంటే ఏమైనా చేసేస్తాడు. ఈ ఎలక్షన్లూ ఈపాడూ వచ్చితగలాంటివాళ్ళనుచిక్కుల్లోపెట్టేస్తాయి అనుకున్నాడు సుబ్బారాయుడు. తను ఎవ్వరికి వెయ్యాలో అర్థం కావటంలా. యిటుకుర్రాళ్ళు నుంచున్నారు. కుర్రాళ్ళకు వెయ్యాలని ఒకపక్క పీకుతూవుంది. అయినా సీతాపతిగారితో విరోధం, తనలాంటి వాడు బతకాలంటే, పెట్టుకోవలసిందికాదు. వ్యవసాయం పనుల్లో వర్షం హునాం హునాం అవుతూవుంటే మధ్యలో ఈగొడవలొకటి. కర్షు మాతేలుపడిపోతున్నాయి. ఓ పనగడ్డి గొడ్డుకి సర్ది పొలాలో ఓ పక్క నడుం వాల్చాడు. నడుం వాల్చాడో లేదో అప్పుడే సన్నగా కునుకు పట్టింది.

♦ ♦ ♦

"యేమే సుబ్బారాయుడు తాతా, బాగున్నావా?" సుబ్బారాయుడు పాలా అంతా చూశాడు. ఎవ్వరూ కనిపించలేదు. గొంతుమాత్రం బాగా పరిచయం అయిన దానిలాగానే వుంది. అయినా ఎవ్వడో గుర్తుకు రావడంలేదు. "నేను రాజానే" అంది మళ్ళీ ఆ గొంతు. సుబ్బారాయుడు ఆశ్చర్యంతో ఆ ధ్వని వినిపిస్తున్నవేపు చూస్తూ వుండిపోయాడు. "అవునే! నీకు ఆశ్చర్యంగానే వుంటుంది లేక ఎప్పుడో ఆరేళ్ళాడు సీతాపతిని చంపించిన రాజా, యిప్పుడు నీతో మాట్లాడటం ఆశ్చర్యంగానే వుంది మాట్లాడవలసిన అవుసరం వచ్చిందే మన సీతాపతిగారి సంగతి నీకు తెలియుంది దేముంది! నాకూ సీతాపతికీ యే విధమైన సరిహద్దు తగాదాలు గానీ, చుట్టరికపు తగాదాలుగానీ వున్నాయా? నోరు, వాయీ, లేని పేదా బిక్కిని అందరినీ అన్ని విధాలా పీడిస్తున్నాడనేకదూ, మేం కుర్రవాళ్లం ఎదుర్కొంది. సీతాపతిగారి చేలు పోదెకు మధ్యవున్నా, చివరవున్నా మొదటవున్నా ముందు అని తేడాలేకా తర్వాతేగా మనకు చుక్కన్నా దిగేది. మన చేను పక్కనుంచి నీళ్ళు వెళ్ళుతున్నా, కన్నాం అన్నా తీసుకోటానికి వీలులేనంత నిరంకుశత్వంగా వున్నాడా, లేడా–? ఎక్కడో పల్లాన వున్న తన భూమిమట్టూ ఎత్తుగా కట్టపోసి, రైతుల చేలలోని నుయిసుకూడా కిందికి రానివ్వకుండా చేసి, వర్షం కురుస్తే చాలు, తొందలాది బీదవాళ్ళ భూములు 'పడిగాల్లేసు' చేస్తున్నాడే ఊడ్చిన తర్వాత అకు అంతా కళ్ళి చచ్చిపోతుండే.....ఆ ముసుగంతా పోయేప్పటికి మళ్ళీ ఊడవాలంటే డబ్బులేక, డబ్బూ ఎక్కడన్నా దొరికినా నాలేక మన రైతుల భూములు ఎండుకని స్మశానం లాగా వుంటున్నాయి ఎన్ని కుటుంబాల ఎందరి భార్యా పిల్లలు పాట్లు కొట్టుతూవుంటే ఎక్కడో దిగువున వున్న సీతాపతి భూములు ఎకరానికి పది చేనుచస్తాలన్నా పండుతున్నాయి పండవలసిన బీదవాళ్ళ భూములేమో శ్మశానంలాగా వుంటున్నాయి వత్తిలు గుడ్డు పెట్టి సీతాపతి భూములు దిక్కుమాలిగా పండుతున్నాయి

ఎందరి స్థూలాలు బలవంతంగా ఆక్రమించుకోలేదు ఎందరిని కోర్టుపై నుంచో పెట్టి తన్నించలేదు? యిటువంటి విషయాలు అడిగామనేకదూ, మేమంటే వ్యతిరేకం ప్రజలు శక్తిని గుర్తించుతే తనకెక్కడ స్థానం లేకుండాపోతుందో నని – తన దోపిడీ సాగదని మమ్మల్ని వందరినీ నాశనం చేయాలని చూసేది. యివన్నీ నీకు తెలీవా! తాతా! జాగంటే పెద్దాడిని నాకంటే సీతాపతి విషయాలు యింకా ఎక్కువే తెలుసేమో?

యిన్నీ చేసి తరోజు ఎక్కిన్నుకు జయలుదేరాడా? మనందరినీ నాశ్యతంగా ఈ విధంగా కూడా అణగదొక్కాలనేనూ!

ఆరేళ్ళక్రిందట ఆరోజున జరిగిన విషయం నీకు తెలీదేంటే– మమ్మల్నందర్నీ క్రూరంగా చంపిపారేస్తే, తనకు ఎదురొచ్చేవాళ్లు వుండరనీ, ప్రజలంతా తనకు దాసులై పడివుంటారనీ ఆశించాడు కర్రవాళ్లు ఇరవై మందిని చంపేడుకని అమాయకులను తాగుడు పోయించి పడించాడు అవునా! ఆ రోజున నన్ను దొంగచాటుగా బరిశతో పొడిచాడు నేను చచ్చిపోతే నా అభిప్రాయాలుకూడా చచ్చిపోతాయా తాతా?–

మీరంతా ఆనాడు ఎందుకు ఆవందంగా ధీపాలభీ పండుగ చేసుకోలేదో నాకు తెలుసు తాతా నన్ను వూరే గిస్తూ తీసుకు వెళ్ళుంటే నాలాంటి వాళ్ళు కూడా బందలాది ఎందుకు వున్నారో నాకు తెలుసు తాతా ఆరోజు సీతాపతి యేమైనాడో బహుశా నీవు మర్చిపోయి వుండవనుకుంటా. మీ రందరూ నా శవాన్ని గ్రామంలో వూరేగిస్తూ వుంటే, పిరికి పంద యిల్లు వాకిలీ వదిలి పారిపోలేదా? తాతా. ఆరోజున నువ్వు మర్చిపోగలవా—? నన్ను చంపేస్తే అరిపోతుందను కున్న అగ్ని మీ అందరి హృదయాలలోనూ వెలగలేదా ?

మనందరింగా వుడిగిలబడలేనప్పుడు మనపై యెక్కి స్వారీ చేసిన ఈ భూస్వామీ, అందరూ ఏకంగా నిలబడేప్పటికి పారిపోయాడనేది మీరు మర్చిపోగలరా తాతా!

నన్ను చంపేస్తే నా ఆశయం – ప్రజా నీకం ఆశయం – నశించిపోతుందనుకున్న సీతాపతినోరూ వాయీలేని అమాయకపు బీదప్రజానీ కానీ భయపడి పారిపోయాడుకదూ!

అనభవంతో ఈ భూస్వామి సీతాపతికి ఈ వూరులో స్థానం లేదనేది తజువు చెయ్యాలి మనందరం కలసి కట్టుగా వుండి ఆదిధంగా మనం చెయ్యవంతకాలం మన రొమ్ములపై తంపటే తాత? నేను చూడు తాతా? వివాహం చేసుకొని భార్యా పిల్లలతో సుఖమయ్య జీవితం గడుపుతానని కలలుకన్నా త్వరలోనే మనందరం కలసి ఆనందమయ జీవితాన్ని గడపనలమని ఆశించాను కాని సీతాపతి నన్ను మెడ్గగా వున్నప్పుడే క్రూరంగా చంపించేశాడు యింకా ఈవిధంగా ఎంతమందినైనా బలితీసుకుపోగలడు జంకని రాక్షసత్వం వుంది ఆ భూస్వామి విధానంలో నాలాగా మీరో, మీ పిల్లలో బలికాకుండా వుండేట్టు చూడాలి తాతా? దానికి ఒక్కటే మార్గం మీరంతా ఏకంగా నిలబడండి. మీకు ఆశలు పెట్టుతాడు గుడ్లు కట్టిస్తానో, డబ్బు యిస్తానో, కొందరిని మర్యాదతో ఆదుకుతాడు యేదో విధంగా మోసం చేయటమేగా వాళ్ళకి కావలసింది రేపు మీ ఓట్లతో సీతాపతి లాంటి భూస్వాములకి యిక్కడ స్థానం లేదనేది మీరు చూపించాలి తాత? ఈ విషయం నీతో ఒక్కసారి చెప్పి పోదామని వచ్చాను సుబ్బారాయుడు తాతా? వెళ్లి వస్తాను"

సుబ్బారాయుడు కళ్ళు తెరచేప్పటికి వాళ్ళల్లో ఎవ్వరూలేరు కొద్దు గడ్డివాము లుతున్నాయి

కర్రాళ్ళందరూ ఓట్లు అడిగేందుకు వెళ్ళుతున్నారు సుబ్బారాయుడుతాత గబగబా అడుగులు వేస్తూ వుంటూ వాళ్ళతో కలిసాడు ఓట్లు అడిగేందుకు రా! ఆశయం కూడుకు తీసుకునే రాజు!

ఆంధ్రరాష్ట్రావతరణ శుభసమయంలో "విశాలాంధ్ర" ప్రత్యేకసంచిక

స్వాతంత్ర్య సాధనకై ఆంధ్ర ప్రజలు సాగించిన ఉద్యమం, కావించిన త్యాగం, ప్రదర్శించిన పట్టుదల, ఫలితమే ఆంధ్రరాష్ట్ర అవతరణ. కాగా ఆంధ్ర ప్రజల చరిత్రలో అక్టోబరు 1 వ తేదీ సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక శుభదినం. ఆనాడు ఆంధ్రులందరికీ ఒక పండుగ.

ఉజ్వల సరిత్రగల ఆంధ్రజాతి, సమృద్ధిసంపదలు గల ఆంధ్ర భూమి, వివిధ ప్రజారంగాలలో, వైజ్ఞానిక సాంస్కృతిక మార్గాలలో పురోగమించింది; పురోగమిస్తున్నది. పురోగమించబోతున్నది! నేడో రేపో విశాలాంధ్ర సాధనకై దీక్షాకంకణం ధరించబోతున్నది!!

ఈ దృష్ట్యా తెలుగువారు, సాహిత్యంలో కళలలో, రాజకీయ రంగంలో సాధించిన మహత్తర విజయాలు, ఆంధ్రజాతి మహిమాన్వితచరిత్ర, సమగ్రంగా తెలిపే బహువ్యాసాలతో, సుప్రసిద్ధ ఆంధ్రకవుల కథలతో, గేయాలతో, చిత్రకారుల చిత్రాలతో "విశాలాంధ్ర" ప్రత్యేకసంచిక, రంగులతో అక్టోబరు 1 వ తేదీకి వెలువడనున్నది!

రచయితలు, చిత్రకారులు తమ తమ ప్రత్యేక వ్యాసాలను, చిత్రాలను ఈనెల 15వ తేదీలోగా "విశాలాంధ్ర"కు అందచేయవలెనని మనవి. ప్రకటనదాతలు, పారిశ్